# ప్రజాక్షేత్రంలో కొట్లాడుదాం

- కాంగ్రెస్ హామీల అమలుకోసం నేతలను నిలదీద్దాం
- తెలంగాణతో బీఆర్ఎస్‌కు పేగుబంధం
- కేసీఆర్ అంటే నమ్మకం.. బీఆర్ఎస్ అంటే విశ్వాసం
- కార్యకర్తలెవరూ అధైర్య పడొద్దు..
- మెదక్ బీఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో మాజీమంత్రి హరీశ్



బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

మెదక్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టోలో 412 హామీలున్నాయని, వాటిలో ఎన్ని అమలు చేస్తారో.. ఎంత వరకు అమలవుతాయో చూద్దామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆ హామీల కోసం ప్రజాక్షేత్రంలోనే పోరాడుదామని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మెదక్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మెదక్, హవేళీఘణపూర్ మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణతో బీఆర్ఎస్‌ది పేగుబంధమని, కేసీఆర్ అంటే నమ్మకం, బీఆర్ఎస్ అంటే విశ్వాసమని అన్నారు. ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేశారని, మెదక్ పార్లమెంట్ పరిధిలో ఆరు స్థానాలు గెలిచామని చెప్పారు. 'మీరంతా నా కుటుంబ సభ్యులే, మీకు ఏ ఆపద వచ్చినా నేనుంటా' అని భరోసానిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో 50వేల కోట్లు విద్యుత్తు శాఖకు ఖర్చు చేసి రైతులకు ఉచిత కరెంటు ఇచ్చామని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు గోదావరి నీళ్లు తెచ్చి మెదక్ జిల్లాకు సింగూరు జలాలు ఇచ్చామని తెలిపారు. ఎప్పుడైనా కాంగ్రెసోళ్లు చెక్‌డ్యాంలు కట్టినారా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల పట్ల బీఆర్ఎస్ పార్టీ కమిట్‌మెంట్‌తో ఉన్నదని అన్నారు.

### రైతుబంధు కింద 13 సార్లు 72వేల కోట్లిచ్చాం

కరోనా వచ్చినా రైతులకు రైతుబంధు వేశామని, బీఆర్ఎస్ పాలనలో ఏ ప్రభుత్వ పథకం ఆగలేదని హరీశ్‌రావు గుర్తు చేశారు. రైతుబంధు కింద 13 సార్లు రూ.72వేల కోట్లు ఇచ్చామని స్పష్టంచేశారు. రైతుబీమాతో రైతుల కుటుంబాలకు అండగా నిలబడింది బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. రైతు బీమా దండగ అని అసెంబ్లీలో కాంగ్రెసోళ్లు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రైతుబంధు, కల్యాణలక్ష్మి పథకాలు ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా అమలు చేశామని తెలిపారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం...

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని హరీశ్‌రావు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ఫేక్ వార్తలతో బీఆర్ఎస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఏ కష్టం వచ్చినా అధైర్యపడొద్దని సూచించారు. మెదక్ ఎంపీ గెలవడం పక్కా అని, భవిష్యత్తు మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మెదక్‌లో ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని అన్నారు. పాపన్నపేట మండలం ఏడుపాయల అభివృద్ధికి కేసీఆర్ రూ.100 కోట్లతో జీవో ఇచ్చారని, ఈ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందో లేదో చూద్దామని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌలురైతు ఆత్మహత్య

- పత్తి దిగుబడి రాలేదని మనస్తాపం

బోథ్, డిసెంబర్ 27: ఆదిలాబాద్ జిల్లా లోని నేరేడుపల్లెకు చెందిన కౌలు రైతు ఆత్రం శ్రీనివాస్ (23) పురుగుల మందు తాగి మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీనివాస్ మూడెకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఆ భూమిలో వేసిన పత్తి పంట ఆశించిన దిగుబడి రాకపోవడంతో రాత్రి ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు బోథ్ దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతి చెందాడు. సోదరుడు ఆత్రం భీంరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాము తెలిపారు.


**SECUNDERABAD CANTONMENT BOARD**
SP Road, Court Compound, SECUNDERABAD - 500 003.
Tel No. 040-27808600 / 04, Email ID : ceo.scb2009@gmail.com

Lr.No. SCB/SWW/Digging of Borewells/2700 Dated : 27-12-2023

**PUBLIC NOTICE**

**(Draft Regulations for digging and use of bore wells in Secunderabad Cantonment)**

1. The draft regulations for digging and use of bore wells in Secunderabad Cantonment which the Secunderabad Cantonment Board proposes to make in exercise of the powers conferred by sub-section (4) of section 204 of the Cantonments Act. 2006 (41 of 2006) is hereby published, as required by sub-section (1) of section 350 of the Cantonments Act, 2006, for the information of all persons likely to be affected thereby and notice is hereby given that the said draft regulations will be taken into consideration by Cantonment Board, Secunderabad after the expiry of thirty days from the date of publication of this notice.
2. Any objections or suggestions which may be received from any person with respect to the said draft before the expiry of the period of thirty days stated above will be considered by the Secunderabad Cantonment Board.
3. Detailed draft regulations for digging and use of bore wells in Secunderabad Cantonment has been uploaded on Secunderabad Cantonment Board website **https://secunderabad.cantt.gov.in/** and also placed on the Office Notice Board for perusal of the general public.
4. Any person who intends to file objections/suggestions in respect of the draft regulations for digging and use of bore wells may submit the same in the office of the Cantonment Board Secunderabad in person or through dak or by email on **ceo.scb2009@gmail.com** on or before the expiry of a period of thirty days from the date of publication of this notice.

Sd/- **Chief Executive Officer,** Secunderabad Cantonment Board.


# పల్లె.. పట్నం.. పడిశం

మొదటిపేజీ తరువాయి...

తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

- ఐదేండ్లలోపు వయసున్న పిల్లల్లో జలుబు, దగ్గు కారణంగా జ్వరం కూడా రావొచ్చు. రెండుమూడు రోజులకు మించి జ్వరం ఉంటే దవాఖానకు తీసుకెళ్లాలి.
- జలుబు, దగ్గు తగ్గడానికి వారం రోజుల వరకు సమయం పడుతుంది. కాబట్టి ఆందోళన చెందొద్దు, అతిగా దగ్గు, జలుబు మందులు వాడొద్దు.
- పిల్లలకు యాంటిబయాటిక్స్ ఎక్కువగా వాడొద్దు.
- కొందరు పిల్లలు రాత్రుళ్లు ఎక్కువగా దగ్గుతుండటం సాధారణమే. వైరస్ కారణంగా వారి ముక్కులో ఉత్పత్తి అయ్యే తెమడ.. రాత్రి పడుకున్న సమయంలో గొంతు వరకు చేరి ఇబ్బంది పెడుతుంది. కాబట్టి దగ్గు ఎక్కువగా వస్తుంది. భుజాలు, తల కింద తలగడ వంటివి పెడితే ఉపశమనం కలుగుతుంది.
- నెబిలైజర్లు వంటివి కచ్చితంగా వైద్యుడి సలహా మేరకే వినియోగించాలి. ఆస్తమా ఉన్న పిల్లలకు ఇష్టానుసారం నెబిలైజర్లు వాడితే మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుంది.
- జలుబు, దగ్గు లక్షణాలు ఉన్న పిల్లలను బడికి, జనం ఎక్కువగా ఉన్న ప్రాంతానికి తీసుకెళ్లకపోవడం మంచిది.
- జలుబు, దగ్గుతో బాధపడే పిల్లలకు ఎక్కువగా నీళ్లు, ద్రవాహారం ఇవ్వాలి.

### దగ్గుకు నీళ్లే మంచి ఔషధం

దగ్గు తీవ్రంగా ఉన్న పిల్లల కోసం రెస్పిరేటరీ ఓపీ నిర్వహిస్తున్నాం. అనుమానిత లక్షణాలు ఉన్న పిల్లలకు కరోనా నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాం. జలుబు, దగ్గుతో బాధపడే పిల్లలకు వైద్యులు సూచించిన మేరకే మందులు వాడాలి. ఎక్కువగా యాంటిబయాటిక్స్ వేయొద్దు. 'వాటర్ ఈజ్ బెస్ట్ కాఫ్ సిరప్'.. అంటారు, అంటే దగ్గుకు నీళ్లను మించిన ఔషధం లేదు. ఎక్కువగా ద్రవాహారం తీసుకోవాలి. తీవ్ర జ్వరం, ఆయాసం, ఆడుకోలేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే దవాఖానకు తీసుకెళ్లాలి.



– ఉషారాణి తోట, సూపరింటెండెంట్, నిలోఫర్ దవాఖాన

# ఎయిమ్స్‌ను కొట్లాడి తెచ్చినం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసత్యాలను ఖండిస్తున్నం
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్



మాట్లాడుతున్న వినోద్‌కుమార్. చిత్రంలో ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర విభజన చట్టంలో లేకపోయినా బీబీనగర్ ఎయిమ్స్ (ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)ను బీఆర్ఎస్ సర్కార్ నాడు కొట్లాడి సాధించిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. విభజన హామీలపై కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంలో తాము తాత్సారం, నిర్లక్ష్యం చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ భవన్‌లో ఎంపీ బీబీపాటిల్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తదితరులతో కలిసి బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు కేంద్రం నుంచి న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా రావాల్సిన వాటిపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రధానిని కలవడాన్ని తాము స్వాగతిస్తున్నామని చెప్పారు. తెలంగాణకు రావాల్సిన వాటిపై నాడు సీఎంగా కేసీఆర్ పదుల సంఖ్యలో ప్రధాని మోదీని కలిసి వందల లేఖలు రాసిన విషయాన్ని ఉదహరించారు. జాతీయ రహదారుల సాధన, రైల్వే లైన్ల సర్వే, కొత్త రైల్వేలైన్ల మంజూరు వంటి అనేక విషయాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని పట్టుబట్టిన అంశాలను ఆయన ఉదహరించారు.

### తెలంగాణ ప్రయోజనాలపై రాజీలేని పోరు

తెలంగాణకు దక్కాల్సిన ప్రయోజనాల విషయంలో బీఆర్ఎస్ సర్కారు రాజీలేని పోరాటం చేసిన విషయాన్ని విస్మరించవద్దని వినోద్‌కుమార్ కోరారు. సైనిక్‌స్కూల్ ఏర్పాటుకు స్థలమివ్వాలని కేంద్రం కోరితే వరంగల్‌లో భూసేకరణ చేశామని, కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వం.. మొత్తం రాష్ట్రమే భరించాలని కేంద్రం మెలికపెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు అని నినాదం ఇచ్చిందే బీఆర్ఎస్ పార్టీ అనే విషయం నిజం కాదా? అని ప్రశ్నించారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఇస్తామని వాగ్దానం చేసి వ్యాగన్ రిపేర్ సెంటర్‌కు ప్రధాని పూనుకోవడాన్ని తాము ఆనాడే ఖండించామని చెప్పారు. హైదరాబాద్–సూర్యాపేట–విజయవాడ–చెన్నై వరకు బుల్లెట్ ట్రెయిన్ కోసం నాటి బీఆర్ఎస్ సర్కారు ప్రతిపాదనలు చేసిందని గుర్తుచేశారు. ప్రజల ప్రయోజనాలే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని బోయినపల్లి స్పష్టం చేశారు.




# రూ.1000 కోట్ల భూమిని కాపాడిన కేసీఆర్ ప్రభుత్వం

- హైకోర్టు తీర్పుతో తొలగిన అడ్డంకులు
- కబ్జాదారుల ఆధీనంలోని కట్టడాల తొలగింపు
- శంషాబాద్‌లో 50 ఎకరాలు స్వాధీనం



హెచ్‌ఎండీఏ భూముల్లో ఆక్రమణలు తొలగించి అధికారులు స్వాధీనం చేసుకున్న భూమి

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): రూ. 1000 కోట్ల విలువైన 50 ఎకరాల ప్రభుత్వ భూములను కొట్టేయాలని పక్కాగా ప్లాన్ చేసిన ఇద్దరు కబ్జాదారుల కుట్రను కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం విజయవంతంగా అడ్డుకుంది. పక్కా ఆధారాలతో హైకోర్టులో వాదించి ఆ భూములను తిరిగి సొంతం చేసుకుంది. అవి ప్రభుత్వ భూములేనంటూ ఈ నెల 14న హైకోర్టు తీర్పు చెప్పడంతో కబ్జాకోరల నుంచి వాటికి శాశ్వత విముక్తి లభించింది. శంషాబాద్ ఔటర్ రింగురోడ్డు నుంచి జాతీయ రహదారి మధ్యనున్న 50 ఎకరాలు 1997 నుంచి కబ్జాదారుల ఆధీనంలోనే ఉన్నాయి. హైకోర్టు తీర్పు తర్వాత ఆ భూములను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) తాజాగా స్వాధీనం చేసుకుంది. రెండు దశాబ్దాలకుపైగా వివాదంలో ఉన్న ఈ భూములను స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు రెడీ అవుతున్నది. ఈ భూముల విషయంలో అటు హెచ్‌ఎండీఏ కానీ, ఇటు పోలీసులు కానీ జోక్యం చేసుకోరాదంటూ హైకోర్టు రెండు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందంటూ ఇద్దరు పిటిషనర్లు ఇన్నాళ్లు కోర్టుకు నివేదిస్తూ వస్తున్నారు. అయితే, ఇవి బోగస్ ఉత్తర్వులని ఇటీవల తేలడంతో కుట్ర బయటపడింది. వాదనల అనంతరం నవంబర్ 18న హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వు చేసింది. ఈ నెల 14న తుది తీర్పు వెల్లడిస్తూ ఆక్రమణదారుల రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఆ భూముల్లో ఉన్న ఆక్రమణలను అధికారులు తొలగించి భూములు స్వాధీనం చేసుకున్నారు. ఈ భూముల్లో ట్రక్‌పార్క్ నిర్మించడంతోపాటు మిగిలిన భూములను ఇతర అవసరాలకు ఉపయోగించుకోనున్నారు.

## సాంకేతిక సమస్యతో నిలిచిన దేవాదుల మోటర్లు

కన్నాయిగూడెం, డిసెంబర్ 27: ములుగు జిల్లాలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ఫేజ్–3లో సాంకేతిక సమస్య ఏర్పడటంతో బుధవారం మోటర్లు నిలిచిపోయాయి. ఫేజ్–2 లోని ఒక మోటర్ ద్వారా పంపింగ్ కొనసాగిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు దేవాదుల మోటర్ల ద్వారా 4.467 టీఎంసీల నీటిని పంపింగ్ చేసినట్టు తెలిపారు.

# ఇసుక తొలగింపునకు అనుమతివ్వండి

- మేడిగడ్డ వద్ద బరాజ్ ఇన్వెస్టిగేషన్, పునరుద్ధరణ పనులు చేపట్టాలి
- మహారాష్ట్ర సర్కారుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్ వద్ద పిల్లర్ల కుంగుబాటుకు కారణాలను తెలుసుకొనేందుకుగాను ఇసుక తొలగింపునకు అనుమతులివ్వాలని మహారాష్ట్ర సర్కారుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ (లక్ష్మీబరాజ్)లో 7వ బ్లాక్‌లోని పలు పిల్లర్లు కుంగుబాటుకు గురైన విషయం తెలిసిందే. ప్రధానంగా పిల్లర్ కింద అంతర్గతంగా కొనసాగిన నీటి ప్రవాహం, తద్వారా ఇసుక, మట్టి కోతకు గురైన కారణంగా పిల్లర్ కుంగుబాటునకు గురయిందని ఇంజినీర్ నిపుణులు ప్రాథమికంగా అంచనా వేశారు. ప్రాజెక్టును సందర్శించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం ఇంకా పలు ఇతర అనుమానాలను కూడా వ్యక్తం చేశారు. బరాజ్‌ను పునాది వరకు తవ్వి తీసి పరీక్షిస్తే తప్ప వాస్తవకారణాలు ఏమిటనేది తెలియవని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం కుంగుబాటునకు గురైన పిల్లర్లు మహారాష్ట్ర పరిధిలోని 7వ బ్లాక్‌లో ఉన్నందున అక్కడ ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ చేపట్టాలంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్ర సర్కారుకు లేఖ రాసింది.

### రేపు మంత్రుల పర్యటన..

మేడిగడ్డ బరాజ్‌ను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు శుక్రవారం సందర్శించనున్నారు. ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఈఎన్సీ మురళీధర్ బయలుదేరి 11.30 గంటలకు మేడిగడ్డ బరాజ్‌కు చేరుకుంటారు. ఇంజినీరింగ్ అధికారులతో ప్రాజెక్టుపై, బరాజ్ కుంగుబాటుపై సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం బరాజ్‌ను సందర్శిస్తారు. మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. అక్కడి నుంచి అన్నారం బరాజ్‌ను సందర్శించి హైదరాబాద్ చేరుకుంటారు.

## పారిశ్రామిక అభివృద్ధికి పర్యావరణ అనుకూల చర్యలు

- ఐఐఐఈతో 'నైవేలీ' ఒప్పందం

హైదరాబాద్, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న లక్ష్యంతో పరిశ్రమలు తమ విధానాలను మార్చుకుంటున్నాయని నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కే మోహన్‌రెడ్డి తెలిపారు. ఇకపై ఏ ఖనిజ పరిశ్రమ అయినా రెండొంతుల అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటే పర్యావరణానికి మూడొంతుల మేలు చేసే చర్యలు చేపట్టాల్సి ఉంటుందని, ఈ మేరకు తాము ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీర్స్ (ఐఐఐఈ) హైదరాబాద్ చాప్టర్‌తో ఒప్పందం చేసుకున్నట్టు చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఈ ఒప్పంద కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.

## 'ఆధార్' తిప్పలు.. క్యూలో చెప్పులు




ప్రభుత్వం అమలు చేస్తామంటున్న ఆరు గ్యారెంటీలు పొందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆధార్‌లో వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు ప్రజలు ఆధార్ కేంద్రాలకు బారులు తీరుతున్నారు. అక్కడ పెద్ద ఎత్తున క్యూలైన్‌లు ఉండటంతో ఓపిక లేక క్యూలో చెప్పులు పెట్టి పక్కన కూర్చుంటున్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఓ ఆధార్ కేంద్రం వద్ద క్యూలో చెప్పులు పెట్టిన దృశ్యమే అందుకు నిదర్శనం. ఈ దృశ్యాన్ని 'నమస్తేతెలంగాణ' క్లిక్‌మనిపించింది.

-మంచిర్యాల స్టాఫ్ ఫొటోగ్రాఫర్


G20 | सीडैक CDAC | ऍक्टस acts

Admission Announcement for
**Post Graduate Diploma Courses**
in ICT domain for March 2024 Batch

C-DAC announces admissions to C-DAC Post Graduate Diploma courses for career-oriented full-time lasting 24 weeks. These programs are designed for graduates in engineering (selected streams) or postgraduates in science and M.C.A (selected discipline). For details on common eligibility and course-specific requirements, please visit the website acts.cdac.in

Post Graduate Diploma courses in ICT

- PG Diploma in Advanced Computing (PG-DAC)
- PG Diploma in Embedded Systems Design (PG-DESD)
- PG Diploma in Big Data Analytics (PG-DBDA)
- PG Diploma in IT Infrastructure, Systems & Security (PG-DITISS)
- PG Diploma in VLSI Design (PG-DVLSI)
- PG Diploma in Internet of Things (PG-DIoT)
- PG Diploma in Artificial Intelligence (PG-DAI)
- PG Diploma in Mobile Computing (PG-DMC)
- PG Diploma in Advanced Secure Software Development (PG-DASSD)
- PG Diploma in HPC System Administration (PG-DHPCSA)
- PG Diploma in Geoinformatics (PG-DGi)
- PG Diploma in Robotics and Allied Technologies (PG-DRAT)
- PG Diploma in Fintech and Blockchain Development (PG-DFDB)
- PG Diploma in Cyber Security and Forensics (PG-DCSF)
- PG Diploma in Unmanned Aircraft System Programming (PG-DUASP)

National Common Campus Placement Programme (NCCPP) organised at Bengaluru, Hyderabad, Mumbai, Noida and Pune

Course Highlights

- Well established courses with excellent placement records
- 24-week full-time courses with 900 hours' theory + lab + project
- 6-8 hours per day theory + lab sessions on 6 days a week in most centres
- Continuous lab and internal assessments during the course
- Centralized course-end theory exams across all centres
- Courses designed and developed in consultation with the domain experts in C-DAC, academia and ICT industry
- Expert faculty from C-DAC and ICT industry with widespread domain knowledge
- Tutorials, hands-on and projects relevant to the standards of the ICT industry
- Special training on aptitude, effective communication and interview skills

Important Dates

Last date of Online Registration: JANUARY 03, 2024
C-DAC Common Admission Test: C-CAT I: JANUARY 13, 2024; C-CAT II: JANUARY 14, 2024
Course Commencement: MARCH 05, 2024

CBC - 06132/12/0026/2324

**Courses offered at:** • Aurangabad • Bengaluru • Bhubaneswar • Calicut • Chennai • Guwahati • Hyderabad • Imphal • Indore • Jaipur • Kochi • Kolkata • Karad • Mumbai • Nagpur • Nashik • New Delhi • Noida • Patna • Pune • Silchar • Srinagar • Thiruvananthapuram

For further details on Courses, Syllabus, C-CAT, Eligibility, Registration and Application, admission and delivery mode visit website www.cdac.in / acts.cdac.in

+91 20 25503134 (Available between 10am-1pm & 2pm-5pm on working days) | www.facebook.com/OfficiallyACTS | www.cdac.in ; acts.cdac.in